www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 7 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక :71 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేసిన పీఎస్‌బీలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ బ్యాం కులు(పీఎస్‌బీ) రికార్డు స్థాయిలో లాభాలను సాధించాయి. మొత్తం 12 పీఎస్‌బీల్లో రెండు మాత్రమే క్షీణతను చూశాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల ప్రకారం, సమీక్షించిన త్రైమాసికంలో పీఎస్‌బీలు రూ. 49,456 కోట్ల లాభాలను నమోదు చేశాయి. ఇది గతేడాది సెప్టెంబర్ త్రైమాసికంలో వెల్లడించిన లాభాల కంటే 9 శాతం ఎక్కువ. మొత్తం లాభాల్లో మార్కెట్ లీడర్ ఎస్‌బీఐ రూ. 20,160 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇది గతేడాది కంటే 10 శాతం ఎక్కువ. ఆ తర్వాత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అత్యధికంగా 58 శాతం వృద్ధితో రూ. 1,226 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 33 శాతం ఎక్కువగా రూ. 1,213 కోట్ల లాభాలను చూశాయి.


# జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్వేలపై కిషన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపెవరిదో సర్వేల్లో తేలడం లేదన్న కిషన్ రెడ్డి
- రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని వ్యాఖ్య
- నియోజకవర్గ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలన్న కేంద్ర మంత్రి
- జూబ్లీహిల్స్ వెనుకబాటుకు బీఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలి
- గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదు
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదు
- ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదు




హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఏ పార్టీ గెలుస్తుందనే దానిపై సర్వేల్లోనూ స్పష్టత రావడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతున్నారనే విషయంలో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన వ్యాఖ్యానించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో - మిగతా3లో



## ఒక తరం భవితను నాశనం చేశారు

- 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో
- కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో
- ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో
- ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు

# చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు



- ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన
- పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- పార్టీ ముఖ్య నాయకులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని సూచన
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతో పాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఒకే రైల్వే ట్రాక్‌పై మూడు రైళ్లు!

- బిలాస్‌పూర్‌లో ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రైళ్లు
- ఒక ప్యాసింజర్ రైలు, రెండు గూడ్స్ రైలు
- అప్రమత్తమై ఆపేసిన ప్యాసింజర్ రైలు లోకోపైలట్



## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు

- విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత
- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం

# సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

- పీజేఆర్ విషయంలో బీఆర్ఎస్ సెంటిమెంట్ ఏమైందని కోమటిరెడ్డి ప్రశ్న
- జూబ్లీహిల్స్‌లో 30 నుంచి 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా
- ప్రభుత్వ పనితీరు చూసే ప్రజలు మద్దతిస్తున్నారని వెల్లడి



జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సెంటిమెంట్ రాజకీయాలు అన్ని సమయాల్లో పనిచేయవని, ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేస్తారని ఆయన స్పష్టం చేశారు. 30 నుంచి 50 వేల ఓట్ల భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. "దివంగత నేత పీజేఆర్ చనిపోయినప్పుడు, ఆయన భార్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి మూడు గంటలు పట్టింది. అప్పుడు వారి సెంటిమెంట్ ఏమైంది? నిజంగా సెంటిమెంట్ పనిచేస్తే కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనే బీఆర్ఎస్ గెలిచి ఉండేది" అని అన్నారు. ప్రజలు సెంటిమెంట్‌ను నమ్మే స్థితిలో లేరని, ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వ పాలనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కోమటిరెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్నారని, కాంగ్రెస్ పార్టీకే తమ ఓటు అని స్పష్టంగా చెబుతున్నారని వివరించారు. "ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 20 వేల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశాం. ఎన్నికల కోడ్ కారణంగా తాత్కాలికంగా ఆగిన ఈ ప్రక్రియ, ఎన్నికలు ముగియగానే తిరిగి ప్రారంభిస్తాం. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇతర - మిగతా3లో



## నాన్న ప్రధానిగా వస్తే.. ఆమె నిలదీసింది


- గుర్తుచేసుకున్న ప్రియాంక గాంధీ
- ప్రధానిమంత్రి అయిన తర్వాత మీరు మాకు కుళాయి ఏర్పాటు చేస్తానని
- ప్రధాని స్థానంలో ఉన్న ఆయన్ను ప్రజలు నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేది
- మన దేశ రాజకీయాలకు మహాత్మా గాంధీ పునాది వేశారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై మలివిడత విచారణ

## నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేలక్రాస్ ఎగ్జామినేషన్

హైదరాబాద్

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలలో మరో నలుగురు ఎమ్మెల్యేల విచారణను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం తన చాంబర్‌లో ప్రారంభించారు. ఈ విచారణకు ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్‌తోపాటు పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, జి. జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ తరఫు న్యాయవాదులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఉదయం 11 గంటలకు తొలుత ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై దాఖలు చేసిన పిటిషన్‌పై - మిగతా2లో



# పత్తి కొనుగోళ్లపై నీలినీడలు

- సీసీఐ కొత్త నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లర్లు
- కపాస్ కిసాన్ యాప్‌ను తప్పనిసరి చేసిన సీసీఐ
- మిల్లుల విభజనను ఉపసంహరించుకోవాలని డిమాండ్



హైదరాబాద్

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. దేశవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అమల్లోకి తెచ్చిన కొత్త నిబంధనలు జిన్నింగ్ మిల్లుల యజమానులకు రుచించడం లేదు. రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, మద్దతు ధరకు సీసీఐ నోటిఫై చేసిన జిన్నింగ్ మిల్లుల్లో విక్రయించే పద్ధతి గత సంవత్సరం వరకు సాగింది. రాష్ట్రంలో గత సంవత్సరం వానాకాలం సీజన్‌లో 25 లక్షల మంది రైతులు సుమారు 43 లక్షల ఎకరాల్లో పత్తిని సాగుచేస్తే, సీసీఐ మద్దతు ధరకు కొనుగోలు చేసిన పత్తి 21 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, దాన్ని విక్రయించిన రైతులు 9 లక్షల మంది మాత్రమే. రైతుల ఆధార్ కార్డులు, పట్టాదార్ పాస్ పుస్తకాల జిరాక్స్‌లను ముందుగానే తీసుకొని తక్కువ ధరకు పత్తిని - మిగతా2లో

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే...ఆందోళన బాట తప్పదు

-టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం

**అస్త్రం, చేవెళ్ల / శేరిలింగంపల్లి :** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న



ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించిం ది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శు భాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మార్పు వార్తలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్!

కర్నాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. నవంబర్‌లో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సీఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇటీవల సీఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబర్ విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు. ఇది ముఖ్యమంత్రి హక్కని.. పార్టీ ఏది నిర్ణయించినా అదే జరుగుతుందన్నారు. పార్టీ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెబితే.. ఆయన అలాగే ఉంటారని.. ఆయన పదేళ్లు, పదిహేనేళ్లు ఉండాలనుకుంటే అన్ని సంవత్సరాలు కొనసాగుతారన్నారు. మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్, జనవరిలో విప్లవం రాదని.. 2028లో కాంగ్రెస్ తిరిగి వచ్చినప్పుడు ఆ విప్లవం జరుగుతుందన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రశ్నించగా.. ఢిల్లీ హైకమాండ్ దీనిపై



నిర్ణయం తీసుకుంటుందని శివకుమార్ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల సిద్ధరామయ్య ఇటీవల తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తానని, అయితే తుది నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడ్డ విషయం తెలిసిందే. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా కొనసాగే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.

# పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్-జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3-4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ-మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి



ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటా యోనన్న ఆసక్తి నెలకొంది.

## కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌కి 50 కుర్చీల విరాళం

- సామాజిక సేవలో శ్రీరామ్ నగర్ యువత ముందంజ

- బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం




**అస్త్రం, కొండాపూర్ :**శ్రీరామ్ నగర్ కాలనీ నివాసులు సమాజ సేవలో ఆదర్శంగా నిలిచారు. స్థానిక ఏరియా హాస్పిటల్‌కు 50 కుర్చీలను డొనేట్ చేశారు. ఈ కార్యక్రమం బలరామ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. సన్నీ యాదవ్, నాగరాజు యాదవ్‌లు తమ సొంత ఖర్చుతో 50 కుర్చీలను విరాళంగా ఇచ్చి, వాటిని హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రకృష్ణ గారికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రకృష్ణ మాట్లాడుతూ ం "హాస్పిటల్‌లో రోగులు, వారి బంధువులకు సౌకర్యం కలిగించేందుకు ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుంది" అని ప్రశంసించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్ యాదవ్, రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అతను పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత

**పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌పై**
**ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ పై ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్.. పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా స్థిరత్వం లేని వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ ఎక్స్ వేదికగా ఈ ఆరోపణలు చేశారు.మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని ఇమ్రాన్ ఖాన్ దుయ్యబట్టారు. నవంబర్ 26 మే 9న మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని విమర్శించారు. పోలీసులు, భద్రతాసిబ్బంది తమ పార్టీ కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు.నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేమని ఖాన్ అన్నారు. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఆరోపించారు. బానిసత్వంలో బతకడం కంటే మరణమే మేలని వ్యాఖ్యానించారు. అసిమ్ మునీర్ తనపై, తన భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదని ఇమ్రాన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఎన్ని చేసినా సరే తాను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నా అని తేల్చి చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతోగానీ, సైనిక నాయకత్వంతోగానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు.

## ఒక తరం భవితను నాశనం చేశారు

**పట్నా:** 'బిహార్‌లో 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో. కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో. ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో. యువతకు ఎన్ని క్రీడా సముదాయాలు నిర్మించారు?.. జీరో. ఎన్ని వైద్య కళాశాలలు వచ్చాయి?.. జీరో.. ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు'.. అని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అరారియా(బీహార్)లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్‌లోని అన్నివైపుల నుంచి ఒకే ఒక మాట వినిపిస్తున్నదని అది 'మరోమారు ఎన్డీఏ సర్కార్' అని అన్నారు. మొదటి దశ పోలింగ్‌లో బీహార్ ఓటర్లు అభివృద్ధి కోసం ఓటు వేస్తారని, చొరబాటుదారులను గుర్తించి, వెనుకను పంపుతారన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి.. చొరబాటుదారులను అక్రమంగా భారత పౌరులుగా మార్చడానికి ప్రయత్నిస్తోందని ప్రధాని ఆరోపించారు. ఆర్జేడీ జంగిల్ రాజ్.. బిహార్‌పై దాడి చేసిందని, జంగిల్ రాజ్ అంటే. పిస్టల్, క్రూరత్వం, అవినీతి దుర్మార్గపు పాలన అని అన్నారు. తొలి దశ ఓటింగ్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు మూలల నుండి సోషల్ మీడియాలో పలు ఫొటోలు వస్తున్నాయని అన్నారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద పొడవైన క్యూలు కనిపిస్తున్నాయని, మహిళలు ఓటు వేసేందుకుపెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు. బిహార్ యువతలో ఉత్సాహంతో ఉందన్నారు. ఓటర్లంతా ఓటు వేయాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

## నాన్న ప్రధానిగా వస్తే.. ఆమె నిలదీసింది

కాంగ్రెస్ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ నరేంద్రమోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ అందరికీ అందుబాటులో ఉండేవారని, ప్రధాని స్థానంలో ఉన్న ఆయన్ను ప్రజలు నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేదని అన్నారు. అందుకు తన చిన్ననాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. "అప్పుడు నాకు 10-12 ఏళ్లు ఉంటాయి. అమేఠీలో ఒక మహిళ నా తండ్రిని నిలదీసింది. 'ప్రధానిమంత్రి అయిన తర్వాత మీరు మాకు కుళాయి ఏర్పాటు చేస్తానని చెప్పారు. మీరు ఇంకా దానిని ఏర్పాటు చేయలేదు. మేం మీకు మళ్లీ ఓటేయబోం' అని స్పష్టంచేసింది. ఒక దేశ ప్రధానితో ఒక గ్రామంలో ఉన్న మహిళ అలా మాట్లాడింది. అలా మాట్లాడుతున్నందుకు ఆమె ఏమాత్రం భయపడలేదు. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరు భయపడాల్సిన పరిస్థితి. మీరు మీ హక్కుల గురించి ప్రశ్నిస్తే పోలీసులు మిమ్మల్ని కొడతారు. అధికారులు మీ నోరు మూయిస్తారు. కానీ ఆ రోజుల్లో అలా లేదు. మన దేశ రాజకీయాలకు మహాత్మా గాంధీ పునాది వేశారు. అందులో ప్రజలే సుప్రీం" అని పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్ ఎన్నికలు ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగితే ఎన్డీయే అధికారాన్ని కోల్పోతుందన్నారు తన సోదరుడు రాహుల్ గాంధీ చేస్తోన్న ఓటు చోరీ ఆరోపణలను ఆమె పునరుద్ఘాటించారు. బిహార్‌లో 65 లక్షల ఓట్లను తొలగించారని, హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లను అదనంగా జోడించారని విమర్శించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఒకే రైల్వే ట్రాక్‌పై మూడు రైళ్లు!

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్?లో ఒకే ట్రాక్‌పై మూడు రైళ్లు రావడంతో అక్కడ ఉన్నవారంతా భయాందోళనలకు గురయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇదే రాష్ట్రంలో గూడ్స్ రైలును ప్యాసింజర్ రైలు ఢీకొన్న ఘటనలో లోకోపైలట్‌తో సహా 11 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మూడు రైళ్లు ఒకే ట్రాక్‌పైకి రావటం కలవరపాటుకు గురిచేసింది. కోట్మి సోనార్, జైరాంనగర్ స్టేషన్ల మధ్య ఉన్న ట్రాక్‌పై ఒకేసారి రెండు గూడ్స్ రైళ్లు, ఒక ప్యాసింజర్ రైలు వచ్చాయి. అది గమనించిన ప్యాసింజర్ రైలు లోకో పైలట్ వెంటనే రైలును ఆపేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్యాసింజర్ రైలు కదులుతూ ఉండగా ఈ సంఘటన జరిగింది. ట్రాక్‌పై ప్యాసింజర్ రైలు ఉండగా, హఠాత్తుగా ముందు నుంచి ఒకటి, వెనుక నుంచి ఒకటి గూడ్స్ రైళ్లు ట్రాక్ పైకి వచ్చాయి.

# పత్తి కొనుగోళ్లపై నీలినీడలు

-మొదటిపేజీ తరువాయి

కొనుగోలు చేసే దళారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు.. అదే పత్తిని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులకు మద్దతు ధరకు విక్రయించే ప్రక్రియ కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విభాగం దీనిని గుర్తించి, ఈ దందాలో భాగమైన సీసీఐ, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో రైతు స్వయంగా మిల్లుకు వెళ్లి మద్దతు ధరకు పత్తిని విక్రయించేలా సీసీఐ నిబంధనలు విధించింది. ప్రతి రైతు 'కపాస్ కిసాన్'అనే యాప్‌లో తన వివరాలను నమోదుచేసుకొని, దాని ద్వారానే లావాదేవీలు సాగించాలని ఆదేశించింది. ఈ యాప్‌ను రైతులు వినియోగించలేరని దళారులు, మిల్లర్లు భావించినప్పటికీ, ఇప్పటికే 23 వేల మంది రైతులు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



**ఎకరాకు 7 క్వింటాళ్ల ఆంక్షలు అందుకే...**

దళారులు మార్కెట్‌లో తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి, రైతుల పాస్‌పుస్తకాలు, ఆధార్ కార్డుల ద్వారా ఎకరానికి 12 క్వింటాళ్ల చొప్పున పత్తిని సీసీఐ నోటిఫైడ్ సెంటర్లలో విక్రయించేవారు. ఒక రైతుకు ఐదెకరాల భూమి ఉంటే అందులో రెండెకరాల్లో పత్తి సాగు చేసినా, ఐదెకరాల్లో పత్తి సాగైనట్లు చూపి మాయ చేసేవారు. దీన్ని నివారించేందుకు సీసీఐ ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని ఆంక్షలు విధించింది. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ స్టాటిస్టిక్స్ ఇచ్చిన అంచనాల మేరకు రాష్ట్రంలో కూడా సగటున ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని తేల్చారు. ఈ మేరకు ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు ప్రభుత్వానికి సీసీఐ తెలిపింది. ఈ నిర్ణయం మిల్లర్లకు అశనిపాతంగా మారింది.

**ఉమ్మడి జిల్లా పరిధిలోని మిల్లుల్లోనే విక్రయాలు**

రాష్ట్రంలో గతంలో పత్తి కొనుగోళ్లలో అనేక వింతలు చోటుచే సుకున్నట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. ఆదిలాబాద్‌కు చెందిన రైతు కొత్తగూడెం, వరంగల్‌లో పత్తిని విక్రయించినట్లు జిన్నింగ్ మిల్లర్లు ఆధార్, పట్టా పాస్‌పుస్తకాలతో మాయజాలం చేశారు. దీంతో ఈసారి ఏ జిల్లా రైతులు ఆ జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల్లోనే పత్తిని విక్రయించాలని సీసీఐ నిబంధన విధించింది. కొత్త జిల్లాల వారీగా ఈ విక్రయాలు జరగాలని తొలుత సీసీఐ నిర్ణయించగా, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు విజ్ఞప్తి మేరకు ఆ పరిధిని ఉమ్మడి జిల్లాకు పెంచారు. దీంతోపాటే అన్ని మిల్లుల్లో ఏకకాలంలో కొనుగోళ్లు జరపకుండా ఎల్%–%1, ఎల్%–%2, ఎల్%–%3 కింద ఒక్కో జిల్లాలో మిల్లులను 10 నుంచి 12 కేటగిరీలుగా విభజించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ఆయా జిల్లాల్లో సీసీఐ ఎల్%–%1గా ఎంపిక చేసిన మిల్లులకే తొలుత పత్తిని విక్రయించాల్సి ఉంటుంది. ఎల్%–%1 మిల్లుల సామర్థ్యం పూర్తయిన తరువాతే ఎల్%–%2కి, ఆ తరువాత ఎల్%–%3కి అలా ఎల్%–%12 వరకు మిల్లులను విభజించారు. రాష్ట్రంలో ఉన్న 322 మిల్లుల్లో ఇప్పటివరకు తెరుచుకున్నవి 220 కాగా, ఇందులో ఎల్%–%1 కింద ఎంపికైన మిల్లులు 117 మాత్రమే. రాష్ట్రంలో ఏ మిల్లులోనైనా పత్తిని దూది, గింజలుగా వేరు చేసేందుకు సీసీఐ చెల్లిస్తున్న మొత్తం ఒక బేల్‌కు రూ.1,440 అని, 322 మిల్లులు ఇదే ధరతో మిల్లింగ్ చేస్తున్నప్పుడు ఎల్%–%1, ఎల్%–%2, ఎల్%–%3 అంటూ విభజన ఎందుకని మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. అయితే, పారదర్శకత కోసమే ఈ విభజన అని సీసీఐ చెపుతోంది.

**మిల్లర్లను సముదాయించిన మంత్రి తుమ్మల**

సీసీఐ నిబంధనలతో మిల్లులను నడపలేమని యాజమాన్యాల సంఘం ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. గురువారం నుంచే నిరవధికంగా అన్ని మిల్లులను మూసివేస్తామని సంఘం అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ప్రకటించగా, బుధవారం రాత్రి వరకు సంఘం నాయకులతో మంత్రి తుమ్మల, మార్కెటింగ్ అధికారులు చర్చలు జరిపి ఆంక్షలను ఎత్తివేసేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో బంద్ వాయిదా పడింది. కాగా, సీసీఐ నిబంధనలతో ఆదాయంపై దెబ్బ పడిందని భావిస్తున్న మిల్లర్లు త్వరలోనే మరోసారి అల్టిమేటం ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై మలివిడత విచారణ

-మొదటిపేజీ తరువాయి

కేపీ వివేకానంద్‌కు న్యాయవాదులు పలు ప్రశ్నలు సంధించారు. వివేకానంద్ రాజకీయ ప్రస్థానం, ఆయన కుటుంబ రాజకీయ నేపథ్యంపై ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పిటిషన్ దాఖలు చేసేందుకు బీఆర్ఎస్ అనుమతి తీసుకున్నారా అని అడిగినట్లు సమాచారం. తాము పార్టీలో మౌఖికంగా చర్చించుకున్నాకే ఫిర్యాదు చేశామని వివేకానంద్ సమాధానం ఇచ్చినట్లు తెలియవచ్చింది.

పార్టీ మారినట్లు భావిస్తే ఎందుకు షోకాజ్ నోటీసు ఇవ్వలేదనే ప్రశ్నకు బదులుగా ఫిరాయింపు ఎమ్మెల్యేలు అప్పటికే కాంగ్రెస్‌లో చేరిన విషయాన్ని ఆయన గుర్తుచేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు, డాక్టర్ సంజయ్ పార్టీ మారినట్లుగా వివేకానంద్, జగదీశ్‌రెడ్డి ఇచ్చిన ఆధారాలపై న్యాయవాదులు పలు కోణాల్లో ప్రశ్నలు వేసినట్లు సమాచారం. తెల్లం వెంకటరావు శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలో కాంగ్రెస్ సమన్వయకర్తగా వ్యవహరించారని పీసీసీ చీఫ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని వివేక్ అందజేయగా సర్టిఫైడ్ కాపీ ఉందా అని న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. డాక్టర్ సంజయ్ విషయంలోనూ జగదీశ్‌రెడ్డి సమర్పించిన ఆధారాలపైనా ప్రతివాదుల న్యాయవాదులు పలు ప్రశ్నలు వేసినట్లు తెలియవచ్చింది.



**నేడు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరు**

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై జగదీశ్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై శుక్రవారం విచారణ జరగనుంది. పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్రాస్ ఎగ్జామినేషన్ అనంతరం విచారణ వాయిదా పడనుంది. తిరిగి ఈ నెల 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలను పిటిషనర్ల తరఫు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ గత నెలలో విచారణ జరపగా మరో ఇద్దరు ఎమ్మెల్యేలైన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్లకు సంబంధించి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# డిసైడింగ్ ఫ్యాక్టర్ సెటిలర్సే

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర రాజకీయ పరిస్థితులు నడుస్తున్నాయి. ఎవరికి ఎవరు మిత్రుడో.. ఎవరు శత్రువో తెలియడం లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విరుద్ధ ప్రభుత్వాలు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఏపీలో టీడీపీ కూటమి పాలన సాగిస్తోంది. టిడిపి కూటమిలో బిజెపి ఉంది. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఎన్డీఏ తో పాటు బిజెపికి బద్ధ శత్రువు కాంగ్రెస్. ఈ లెక్కన రెండు ప్రభుత్వాలు రాజకీయంగా విరుద్ధంగా ఏర్పడినవి. మరోవైపు ప్రతిపక్షాలు సైతం భిన్న స్థితిలో ఉన్నాయి. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదా రాకపోయినా.. ప్రతిపక్ష పార్టీల్లో అతిపెద్దది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో ఉన్న కేసీఆర్ పార్టీతో వైసీపీకి మైత్రి ఉంది. ఇటువంటి సందిగ్ధ రాజకీయ పరిస్థితుల్లో తెలంగాణలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతోంది. తెలంగాణలో జరుగుతున్న ఈ ఉప ఎన్నికల్లో.. కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అన్నట్లు పరిస్థితి ఉంది. మరో బలమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపింది. దీంతో టీడీపీతో పాటు జనసేన పరిస్థితి ఏంటి అన్నది తెలియడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ ఇప్పటికే బీఆర్ఎస్ కు మద్దతు గా నిలవడమే కాదు ప్రచారం కూడా చేస్తోంది. ఎందుకంటే 2014 రాష్ట్ర విభజన నాటి నుంచి కెసిఆర్ తో స్నేహం కొనసాగిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు ఈ ఇద్దరూ క్లిష్ట పరిస్థితుల్లోనే ఉన్నారు. అందుకే ఒకరికొకరు సహకరించుకోవడమే తప్ప మరో పరిస్థితి ఉండదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. 2023 ఎన్నికల్లో సైతం తెలుగుదేశం సైలెంట్ కావడంతోనే కాంగ్రెస్ గెలిచిందన్న ఒక వాదన ఉంది. ఎందుకంటే అప్పుడు చంద్రబాబు జైల్లో ఉన్నారు. బిజెపితో మైత్రి కుదరలేదు. అటు బిజెపి సైతం టిడిపి సహకారం కోరలేదు. తెలుగుదేశం పార్టీ తటస్థ వైఖరి అనుసరించింది. చంద్రబాబు పట్ల రేవంత్ చూపే అభిమానం.. ఆ పై రేవంత్ తెలంగాణ సీఎం అవుతాడని భావించిన టిడిపి శ్రేణులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్లు విశ్లేషణలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే రేవంత్ విజయం సాధించిన తరువాత కూడా చంద్రబాబు పట్ల తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారు. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సయోధ్య కొనసాగుతూనే.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో మాత్రం ఎవరికి వారు పట్టుపడుతూ వచ్చారు. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరుగుతుండడంతో టిడిపి మద్దతు ఎవరికీ అనే వాదన వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ లో సెటిలర్స్ అధికం. ఆపై కమ్మ సామాజిక వర్గ ప్రాబల్యం ఉంటుంది. అదే సమయంలో ఏపీకి చెందిన రెడ్డి సామాజిక వర్గం సైతం ఉంది. ఎప్పటికీ వైసీపీ స్టాండ్ అదే. తెలంగాణలో బిఆర్ఎస్ గెలిస్తే.. ఆ పార్టీకి జవసత్వాలు వస్తాయి. అది ఏపీ పై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే వైసిపి కెసిఆర్ పార్టీకి మద్దతు తెలుపుతోంది. సహజంగానే తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన వైసీపీని వ్యతిరేకిస్తాయి. జూబ్లీహిల్స్ లో ఉన్న సెటిలర్స్ టిడిపి తో పాటు జనసేన ను అభిమానిస్తే వారంతా కాంగ్రెస్ వైపు టర్న్ అవుతారు. వైసీపీని అభిమానించిన వారు కెసిఆర్ పార్టీ వైపు వెళ్తారు. సో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఏపీ పార్టీలే కీలకం అన్నమాట.

## చిన్న నిర్లక్ష్యం కూడా వద్దు..

-మొదటిపేజీ తరువాయి

పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్డు షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## జూబ్లీహిల్స్‌లో గ్రామస్థాయి అభివృద్ధి కూడా లేదు

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తమ హామీల గురించి ప్రస్తావించడం లేదని, ఇచ్చిన గ్యారంటీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ఉచిత బస్సు పథకం గురించి మాట్లాడుతున్నారని, అన్ని సమస్యలకు అదే పరిష్కారమన్నట్లు వ్యవహరించడం వారి మూర?త్వమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ఎక్కువ వాటా కేంద్రానిదేనని, ఆ పథకాన్ని ఆపేస్తామని సీఎం ఎలా అంటారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెనుకబాటుకు గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉండే కనీస అభివృద్ధి కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి కూడా నిధులు లేవని విమర్శించారు. గత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైందని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత, బీఆర్ఎస్‌పై నమ్మకం లేకపోవడంతో జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకోలేక పోతున్నారని, ఈ గందరగోళం సర్వేల్లోనూ ప్రతిబింబిస్తోందని ఆయన విశ్లేషించారు.

## సెంటిమెంట్ అన్నిసార్లూ పనిచేయదు

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకాలు అందిస్తాం" అని హామీ ఇచ్చారు. కొందరు 'కారు కావాలా, బుల్డోజర్ కావాలా' అని నినాదాలు చేస్తున్నారని, కానీ ఇక్కడ కారు గుర్తుకే దిక్కులేదని ఎద్దేవా చేశారు. తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను రౌడీ షీటర్ అంటున్నారని, దమ్ముంటే కేటీఆర్ ఒక్క ఎఫ్ఐఆర్ అయినా బయటపెట్టాలని సవాల్ విసిరారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించబోతోందని ఆయన పునరుద్ఘాటించారు.

## లోకల్ బాడీ ఎన్నికలు
## ఇద్దరు నిబంధన రద్దుకు గవర్నర్ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చారు. ఈ నిబంధన 1995 మే 31 నుంచి అమలులోకి వచ్చింది. ఈ నిబంధనను ఎత్తివేయాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టం 2018, పురపాలక చట్టం 2019లను సవరిస్తూ ఆర్డినెన్స్ జారీకి గత నెల 23న జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీర్మానించింది.ఈ నిబంధన కారణంగా గత కొన్ని దశాబ్దాలుగా అనేకమంది రాజకీయంగా చురుకైన వ్యక్తులు స్థానిక ప్రజాప్రతినిధులుగా మారే అవకాశాన్ని కోల్పోయారు. ముఖ్యంగా, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం, సమర్థ నాయకత్వానికి ఈ నిబంధన ఆటంకంగా ఉందని భావించిన ప్రభుత్వం.. ఈ ఎన్నికలలో పౌరులందరికీ సమాన అవకాశం కల్పించే ఉద్దేశంతో సవరణ చేపట్టింది.మంత్రిమండలి తీర్మానం తర్వాత.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌ను అదే నెల 24న గవర్నర్ ఆమోదానికి పంపింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అంశంపై న్యాయసలహా తీసుకున్న తరువాత.. తాజాగా దీనికి ఆమోదముద్ర వేశారు. దీని ద్వారా స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, నగరపాలక, పురపాలక ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు కూడా ఇకపై స్వేచ్ఛగా పోటీ చేయడానికి అవకాశం ఏర్పడింది. ఇక పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంపై హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన ఆర్.సురేందర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని అధికరణ 243(ఇ) ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఎన్నికల సంఘం ప్రభుత్వ నిర్ణయం కోసం ఎందుకు ఎదురుచూస్తోందని ప్రశ్నించింది. పంచాయ తీ పాలకవర్గాల గడువు గత ఏడాది జనవరిలోనే ముగిసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రద్దు చేసిన నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే త్వరలో నిర్ణయం తీసు కుంటా మని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబరు 24కు వాయిదా వేసింది.

## ఎవ్వరికి పట్టని పంచాయితీలు

**మెదక్ :** జహీరాబాద్ మున్సిపాలిటీలో విలీనం తర్వాత అల్లీపూర్ గ్రామానికి గ్రహణం చుట్టుకుంది. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో ప్రజ లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే గ్రామాన్ని మున్సిపాలిటీ పరిధిలోకి చేర్చడంతో ప్రజల కష్టసుఖాలను పట్టించుకునే వారు కరువయ్యారు.మురుగు కాలువలు నిండినా.. రో డ్లు ధ్వంసం అయినా.. పాఠశాలతో పాటు వివిధ ప్రజోపకరమైన పనులు జరగడం లేదు. గ్రామ పంచాయతీగా ఉన్న రోజుల్లో విధి దీపాలు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరాతో పాటు వివిధ పనులు సత్వరమే జరి గేవి. మున్సిపాలిటీలో విలీనం తర్వాత ఇల్లు నిర్మించుకోవాలన్నా వాటి అనుమతులు పొందాలన్నా మున్సిపల్ అధికారులు గ్రామాన్ని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజ లు ఆరోపిస్తున్నారు.గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో గ్రామానికి చెందిన వ్యక్తి స ర్పంచ్ గా, వార్డ్ మెంబర్లుగా, గ్రామపంచాయతీ సెక్రెటరీ తదితరులు గ్రామానికి సం బంధించిన వివిధ పనులను పర్యవేక్షించి వారికి కావలసిన పనులను చూసేవారు. మున్సిపాలిటీలో విలీనం తర్వాత గ్రామంలో నెలకొన్న సమస్యలు తీవ్రమవుతున్నాయి. జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలు రెండు పర్యాయాలుగా వాయిదా పడడంతో గ్రా మంలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. పాఠశాలలో కూడా విద్యార్థులకు కావలసిన సదుపాయాలను మునిసిపాలిటీ అధికారులు చేపట్టకపోవడంతో వాటిలో పందు లు, కుక్కలు చేరి పాఠశాల పరిసరాలు అపరిశుభ్రం చేస్తున్నాయి.ఎవరైనా ఇల్లు కట్టుకో వాలంటే గతంలో గ్రామపంచాయతీ సర్పం చ్ కానీ గ్రామ సెక్రెటరీకి దరఖాస్తు పెట్టుకుంటే సకాలంలోనే అనుమతులు వచ్చేవి. గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయ డం వల్ల మున్సిపల్ కార్యాలయానికి వెళ్లినా అధికారులు సకాలంలో పనులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు 10 సంవత్సరాలుగా ధ్వంసం అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రతి సంవత్సరం పన్నులు కడుతు న్నామే తప్ప గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదు.ఈ సంవత్సరం పన్నులు వసూలు చేయడానికి గ్రామానికి వచ్చిన అ ధికారులను ప్రజలు నిలదీయడంతో పన్ను లు వసూలు చేయకుండానే వెళ్లిపోయారు. ఈ గ్రామంలో నివసించే ప్రజలు రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉండడంవల్ల నిత్యం వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. దర్గా నుండి అల్లిపురం గ్రామం వరకు రోడ్డు ధ్వంసమైనా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రిస్తున్నారు. గతంలో సర్పంచ్ గ్రామ పరిపాలన వ్యవస్థ బాగుండేదని ప్రస్తుతం గ్రామా న్ని మున్సిపాలిటీలో విలీనం చేయడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని తమ గ్రామాన్ని పంచాయతీగానే ఉంచాలని ప్రజ లు కోరుతున్నారు. గ్రామ సమస్యలు తీర్చకపోతే మున్సిపాలిటీ నుండి మా గ్రామాన్ని తొలగించాలని కోర్టుకు వెళ్లేందుకు కూడా ఆ గ్రామ ప్రజలు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ పాలకవర్గం లేకపోవడం, మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంతో గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పవచ్చు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గ్రామంలోని మురుగు కాలువలు, గుంతలు పడ్డ రోడ్లను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యూహం

**మాగంటి గెలుపు కోసం ముమ్మర కృషి!**

**సోమాజిగూడ డివిజన్ లో 9 బూత్ లకు ఇంచార్జ్ గా ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ**

**తన ప్రచార వ్యూహంతో కార్యకర్తల సహకారంతో ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్న వైనం**

**సోమాజిగూడలో కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్ లు సక్సెస్**

**కేటీఆర్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోరులో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత గెలుపు కోసం పార్టీ అగ్ర నాయకత్వం, శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తనదైన మార్కుతో దూసుకుపోతున్నారు. ఆయనకు కేటాయించిన సెగ్మెంట్లలో ముమ్మర ప్రచారం చేపడుతూ కార్యకర్తలతో కలిసి మాగంటి విజయానికి పదునైన వ్యూహాలను అమలు చేస్తున్నారు.

**సోమాజిగూడ కేటీఆర్ రోడ్ షోల వెనుక నవీన్ రెడ్డి కృషి**

బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్న దాని ప్రకారం, ఈ ఎన్నికలో పార్టీ స్టార్ క్యాంపెయినర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలను తనకు కేటాయించిన సోమాజిగూడ సెగ్మెంట్ లో విజయవంతం చేయడంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కృషి ఎంతో ఉంది. కేటీఆర్ పర్యటనలకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, కార్నర్ మీటింగ్‌ను సక్సెస్ చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా పార్టీ లోని సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లతో కలిసి ఎన్నికల్లో అమలుపరిచే వ్యూహాల పై ఎప్పటికప్పుడు చర్చిస్తూ కింది స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ వారితో కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్న తీరు అందరిని ఆకార్శిస్తుంది.

**అధికార పార్టీ మోసాలను ఎండగడుతూ...**

నవీన్ రెడ్డి తన ప్రచారంలో కేవలం బీఆర్ఎస్ విజయానికి కృషి చేయడమే కాకుండా,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికార పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తూ, హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఎత్తి చూపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతు భరోసా,500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపిస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్క వర్గానికి ఎంత బాకీ ఉందో ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలతో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్తారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో ప్రజలు ఆగమైపోతున్న తీరును ప్రజల మధ్య ఎండగడుతూ,బీఆర్ఎస్‌కు అనుకూల పవనాలు వీచేలా ప్రయత్నిస్తున్నారు.

**నవీన్ రెడ్డి మార్క్ ప్రచారం..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తనకు కేటాయించిన సెగ్మెంట్ లో నవీన్ రెడ్డి ప్రచార శైలి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఒకపక్క వ్యూహాత్మకంగా అధికార పార్టీని విమర్శిస్తూనే, మరొకవైపు కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేస్తూ ఆయన తన పనితీరును నిరూపించుకుంటున్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, నవీన్ రెడ్డి పార్టీ నాయకత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో ఆయన మరింత కీలకంగా మారనున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు...

# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా






**ఇకనుండి రాజకీయ పతనం మొదలైంది**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళనకు దిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 10,500 కోట్ల రూపాయలకు చేరుకున్నా, ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై పరోక్ష దాడి అని తీవ్రంగా విమర్శించారు. ఆయన పేర్కొన్నదేమనగా, గత మూడు రోజులుగా అనేక డిగ్రీ కళాశాలలు మూతపడినా ప్రభుత్వం కనీసం స్పందించలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆకాష్ నాయక్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం, విద్యార్థుల సమస్యల పట్ల మాత్రం అసమర్థత ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం, రాష్ట్ర యువతను నిరాశలోకి నెట్టే దిశగా ఉంది. వెంటనే విద్యా వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు ప్రారంభించాలి. లేకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి సమాజం తగిన గుణపాఠం చెబుతుంది అని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకుల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్, అనిల్ నాయక్, పవన్ నాయక్, మనోజ్, గణేష్, మాణిక్యం, మహేష్ తదితరులు ఉన్నారు..

# మట్టి దొంగల గుండాగిరీ..

**సమాచారం సేకరిస్తున్న రిపోర్టర్ పై దాడికి యత్నం..**

**లోకల్ రిపోర్టర్లు ఉండగా మీరెందుకు వచ్చారంటూ బూతు పురాణం..**

**కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత రిపోర్టర్..**

**ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకు పోతున్న మాయగాళ్లు..**

**రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులకు ఫిర్యాదు..**

**సంబంధిత రెవెన్యూ అధికారి మాట కూడా వినని వైనం..**

**సదరు వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది ఫిర్యాదు..**






**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :**మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు. తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా వస్తే ఊరుకునేది లేదంటూ బెదిరింపులకు దిగడమే గాక ఒక అడుగు ముందుకేసి దాడి చేసే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు.. అక్రమ మట్టి వ్యాపారంలో అందే వేసిన చేయిగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూ ప్రశ్నించిన వారిపై తమ పవర్ చూపే ప్రయత్నం చేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం కస్తూర్బా గాంధీ హాస్టల్ దగ్గర గురువారం చోటుచేసుకుంది. కస్తూరిబా గాంధీ హాస్టల్ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 109 పూర్తిగా ప్రభుత్వ భూమి. అక్రమార్కులు సరిగ్గా ఇదే భూమిని టార్గెట్ గా చేసుకుని మట్టిని దోచుకుంటున్నారు. పట్ట పగలు జెసిబిలు పెట్టి టిప్పర్ల ద్వారా భారీ ఎత్తున మట్టి తరలింపు చేస్తున్నారూ . రాత్రుల్లో అయితే విచ్చలవిడిగా వాహనాలు నడుస్తున్నాయని పెద్ద ఎత్తున ఇటాచిలతో కూడా భారీ శబ్దాలతో వాహనాలు వెళ్తూ ఉంటాయని స్థానికంగా తెలుస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రిపోర్టర్లు అక్కడికి చేరుకుని జరుగుతున్న తతంగం విషయంలో కొందుర్గు తహసిల్దార్ కు ఫోన్ చేసి సమాచారం చేరవేసారు. సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారినీ అక్రమంగా మట్టి తరలించే స్థలానికి పంపించారు. సంబంధిత అధికారి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, జెసిబిని పోలీస్ స్టేషన్ కి తరలించమని చెప్పగా మట్టి మాఫియా మాత్రం ఏమాత్రం అధికారి మాట వినకుండా టిప్పర్ను తప్పించారు. ఆగ్రహించిన సదరు రెవిన్యూ సిబ్బంది లారీ యజమానిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**రిపోర్టర్ల పై రౌడీయిజం**

ఈ అక్రమ దందా విషయాన్ని తహసిల్దార్ కు సమాచారం చేరవేసినందుకు మట్టి మాఫియాకు చెందిన మాలిక్, సంతోష్ రెడ్డి అనే వ్యక్తులు రిపోర్టర్ల పై తమ రౌడీయిజం చూయించారు. ఒక స్థాయిలో రిపోర్టర్ ని కొట్టడానికి కూడా ప్రయత్నించదంతో సదరు రిపోర్టర్ కొందుర్గు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు...

## హరీశ్ రావుని పరామర్శించిన బూర్గు కనకరాజు బీ ఆర్ ఎస్ యూత్ నాయకులు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** సిద్దిపేట జిల్లా మాజీ మంత్రి సిద్దిపేట ఏమ్మెల్యే హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే బుధవారం రోజున కోకాపేట లో వారి నివాసం లో హరీశ్ రావు ని పరామర్శించి న మెదినిపూర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ యూత్ నాయకులు బూర్గు కనకరాజు అనంతరం సత్య నారాయణ రావు చిత్రపటానికి పూలు చల్లి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని ప్రార్థించారు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్ నగర్ చౌరస్తా లో నిరసన..

**సామాన్యుడు అస్త్రం షాద్ నగర్ :** ఈ రోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాద్నగర్ చౌరస్తాలో నిరసన తెలియజేయడం జరిగింది. పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ 8500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు గత ఆరు సంవత్సరాల నుండి స్కాలర్షిప్ పీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయలేకపోవడం సిగ్గుచేటు... గత నాలుగు రోజులుగా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మరియు ఇంజనీరింగ్ కాలేజీలు స్వచ్ఛందంగా బంధు చేసుకొని ఉన్న కనీసం ప్రభుత్వం వారితో చర్చలు జరుపకపోవడం బాధాకరం... ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కాలేజీ యజమాన్యాలతో చర్చలు జరిపాలని వారు అన్నారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆదిల్,సాయి,బన్నీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## బీసీల రాజ్యాధికారమే టీఆర్పీ లక్ష్యం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగాం జిల్లా చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ మొదటిసారిగా జిల్లాకి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ పూలమాలవేసి నివాళులర్పించారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్కు బీసీల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీ అని రాజ్యాధికారం సాధించి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లందరికీ సామాజిక సమానత్వం సాధించి పెడుతుందని అది కేవలం టిఆర్పి పార్టీకే సాధ్యమన్నారు రానున్న రోజుల్లో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో టిఆర్పి పార్టీ బీసీ మహాశక్తిగా అవతరించబోతుందని, జిల్లా భవిష్యత్ కార్యాచరణలో భాగంగా జనగాం పాలకుర్తి స్టేషన్ఘన్పూర్ దేవరప్పుల కొడకండ్లలో దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులర్పించి పార్టీ బలోపేతానికి త్వరలో నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కమిటీల నియామకాలు ఉన్నందున ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజ్యాధికార సాధనలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న పరిణామాలు గాను చిటకోడూర్ బ్రిడ్జి సాధనా సమితి ఉద్యమకారుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే వారిని విడుదల చేయాల్సిందిగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని యెడల ఎంపీ సంబంధిత మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉదారి సతీష్ ముదిరాజు మరియు సింగారం రవీందర్ పాలకుర్తి నియోజకవర్గం మరియు దిలీప్ ఇట్ట పోయిన నరేష్ సునీల్ ముక్కో విష్ణు ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు

## సాయుధ పోరాట నిప్పు కణిక చాకలి ఐలమ్మ



**సామాన్యుడి అస్త్రం జనగామ** చెరుకూరి మౌనిక యాదవ్ టీఆర్పీ జిల్లా అధ్యక్షురాలు ఊదరి సతీష్ ముదిరాజ్ టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థాపించిన మొట్ట మొదటిసారి గా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా పాలకుర్తి చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ కి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్, ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్ ముదిరాజ్ వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ సీనియర్ నాయకులు, సింగారం రవీందర్, మంద దిలీప్, జిట్టబోయిన నరేష్,సునీల్ ముక్క, విష్ణు ఎర్ర సంపత్ తదితరులు పాల్గొన్నారు

## అరుకు ఎమ్మెల్యే డా. గుమ్మా తనూజరాణి చొరవతో లకేయిపుట్టు

# గ్రామంలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**సామాన్యుడి అస్త్రం అస్త్రం:** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం గూడ పంచాయతీ లకేయిపుట్టు గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్య చివరకు పరిష్కారమైంది. అనేక ఫిర్యాదులు, విన్నపాలు చేసినప్పటికీ ఈ సమస్యపై చర్యలు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అయితే, గ్రామ ప్రజల తరపున లకేయిపుట్టు పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కంబిడి అశోక్ కుమార్ 22 ఆగస్టు 2025న అధికారులకు గ్రీవెన్స్ లేఖ సమర్పించడంతో ఈ సమస్యకు పరిష్కార మార్గం ప్రారంభమైంది. తదుపరి దశలో ఈ అంశాన్ని అరుకు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. గుమ్మా తనూజరాణి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణం స్పందించి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐ ఏ ఎస్,తో మాట్లాడి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో గ్రామంలో విద్యుత్ పనులు వేగవంతమయ్యాయి.

ఇందులో భాగంగా క్రొత్త డీటిఆర్ (ట్రాన్స్‌ఫార్మర్), విద్యుత్ స్తంభాలు, తీగలు అమర్చడం ద్వారా గ్రామానికి స్థిరమైన విద్యుత్ సరఫరా అందించే చర్యలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళామణులు, యువత అందరూ కృషి చేసి సహకారం అందించారు. ప్రత్యేకంగా విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సిబ్బందికి, అధికారులు మరియు కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ ఒంటూబు ,శామ్యూల్ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

**గ్రామ ప్రజల తరపున మాట్లాడుతూ కంబిడి అశోక్ కుమార్,**

"ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసిన విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడం మా గ్రామానికి ఒక



పెద్ద శుభవార్త. ఈ సమస్యను పట్టించుకున్న ఎమ్మెల్యే డా. గుమ్మా తనూజరాణి కి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కి, విద్యుత్ అధికారులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక




ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అన్నారు.

# లెక్చరర్ల పంచాయతీకి - గోసపడుతున్న విద్యార్థులు.

కళాశాలలో లెక్చరర్ పెడుతున్న ఇబ్బందికి పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల కట్టించింది లెక్చరర్ల పంచాయతీక లేకా విద్యార్థులకు చదువుక.

జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేస్తారా లేక - విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తారా.

సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం బి.ఆర్.ఎస్.వి పట్టణ అధ్యక్షుడు కొమ్ము నరేష్.

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత పది రోజుల నుంచి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఈ విషయంపై సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ల మధ్య విభేదాలు ఏర్పడి ఆ విభేదాలు కాస్త విద్యార్థులపై చూపించడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఎంపీసీ లెక్చరైన కవిత విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరిస్తూ విద్యార్థులపై నానా రకాల మాటలతో ఇబ్బందులు పెడుతుంది పరీక్ష ఫీజు డేట్ వచ్చినప్పటికీ విద్యార్థులు ఫీజు చెల్లిస్తామని




వెళ్తే నేను ఫీజు తీసుకోను, మీరు ఎవరికి చెప్తారో చెప్పండి నేను మీ అంతు చూస్తా అని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తుంది . ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలో గాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల సంఖ్యలను పెంచడానికి ప్రభుత్వం చూస్తూ ఉంటే మరో పక్క ఈ యొక్క లెక్చరర్లు వారి వారి మధ్య విభేదాలతో అవి పిల్లల మీద తీస్తున్నారు ఈ విషయంపై నేరుగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రశ్నించగా ప్రశ్నించిన మాపైన కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు చెప్పుతూ ఫోన్లో ఫోటోలు వీడియోలు తీస్తూ నోటికి ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరించారు. వార్త వివరాలు తీసుకుందామని వచ్చిన మీడియా సోదరుల పైన కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించింది ఈ విషయంపై




ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడితే ఆ లెక్చరర్ కు ఇప్పటికి చాలా సార్లు చెప్పాము కానీ ఆమె మారట్లేదు అనే విషయం వారు తెలియజేశారు . ఈ విషయంపై ఎవరికి చెప్పాలో తెలియక జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి విద్యార్థులతో కలిసి పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు ఈ విషయంపై వెంటనే కలెక్టర్ స్పందించి ఈ విధంగా వ్యవహరించిన లెక్చరర్ కవిత ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ ఏబీవీపీ టౌన్ ప్రెసిడెంట్ పలిక నిరూప్ ,ఆరిఫ్, శేషాంక్,అఫ్రిది , శివ, కళాశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# హుజూరాబాద్ లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి.

బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్.

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత.

**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** హుజురాబాద్ వద్ద వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణంకొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వము టెండర్ నోటీసు జారీ చేసియున్నారు. ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన హుజూరాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురి కాబడే అవకాశం ఉన్నందున ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణము రద్దు కొరకు గురువారం రోజు బీసీ జేఏసీ,బీసీ ఆజాది ఫెడరేషన్, ప్రజాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్య హుజురాబాద్ మెమోరాండం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్దన్, సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకో వలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్



అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కు తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు గైకొనబడునట్లు చూడగలరని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, కొలిపాక శంకర్, బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి కొనుగోలు చేయాలి ...

పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరి రాము, డిమాండ్.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలి .



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** జమ్మికుంటలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరి రాము, మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరుగార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టించి పనిచేసిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు. రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలను హుజురాబాద్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీ చైతన్య ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సందీప్ కుమార్ మాట్లాడుతూ... ఝాన్సీ లక్ష్మీబాయి శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. విద్యతోపాటు ఝాన్సీ లక్ష్మీబాయి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ శ్రీనివాస్, రజిత, స్రవంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బడా బాబుల పాలైన బడి స్థలం,పేదల పొట్ట కొడుతున్న లీజుదారులు

పాఠశాల అభివృద్ధికి దాత కేటాయించిన స్థలం అన్యాక్రాంతం కలెక్టర్‌కు ఏన్కూర్ ప్రజల వినతి

**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దుకాణాల వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. పాఠశాల అభివృద్ధి కోసం దాత మాదినేని అప్పమ్మ విరాళంగా ఇచ్చిన స్థలం కొందరు ఆర్థికంగా బలమైన లీజుదారుల



చేతుల్లో అక్రమ సంపాదనకు అనువుగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నెలకు కేవలం రూ.1500 నామమాత్రపు అద్దె చెల్లిస్తూ, అదే దుకాణాలను ఇతరులకు పదివేల రూపాయలకు పైగా సబ్ లీజు ఇవ్వడం ద్వారా భారీగా లాభాలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు.కొంతమంది లీజుదారులు పాఠశాల స్థలాన్నే సొంతంగా భావించి విక్రయ ప్రయత్నాలు కూడా చేస్తున్నారని గ్రామస్థుల ఆరోపణ.ఈ అక్రమాలపై విచారణ జరిపి పాఠశాల స్థలాన్ని తిరిగి రక్షించాలని, నిజమైన నిరుపేద వ్యాపారులకు దుకాణాల కేటాయింపు ఇవ్వాలని, పాఠశాల అభివృద్ధికి దాతల ఆశయాలకు న్యాయం చేయాలని ఏన్కూర్ ప్రజలు స్థానిక అధికారులను జిల్లా కలెక్టర్ ను కోరుతూ వినతి పత్రం అందజేశారు.గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం పాత దుకాణాల స్థానంలో పక్కా భవనాలు నిర్మిస్తే 40 కుటుంబాలకు ఉపాధి లభించడంతో పాటు పాఠశాల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని తెలిపారు

# సర్పంచ్లను ఎంపీటీసీలను ఎంపీపీలను గెలిపించి ఇవ్వండి హుజురాబాద్కు పూర్వం వైభవం తీసుకొని వస్తాను.

ఈ సమస్యలన్నీ తీర్చే బాధ్యత నాది.

– ఈటల రాజేందర్.

హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో బిజెపిలో చేరిన పలువురు నాయకులు కార్యకర్తలు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ ఈటల రాజేందర్.

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్** ఈ సమావేశంలో స్థానికులు మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం హుజురాబాద్ నియోజకవర్గం బయటికి వెళ్లాలంటే వాగులు పొంగి, చెర్లుతెగి దారులు లేకుండా ఉండే.. కానీ ఇప్పుడు.. మొన్న వర్షానికి వరంగల్ పట్టణ దారులు మూసుకుపోయాయి కానీ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. దీనికి ప్రధాన కారణం ఈటల రాజేందర్ గారు నిర్మించిన బ్రిడ్జిలు, రోడ్డులు. వేలాదిమంది విద్యార్థుల కోసం కమలాపూర్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేశారు. కానీ ఇలాంటి నాయకున్ని ఓడించి మేమంతా తప్పు చేశాము. భవిష్యత్తులో ఇలాంటి తప్పు జరగకుండా చూసుకుంటాము. మీరు తప్పకుండా వచ్చేసారి ఇక్కడి నుంచే పోటీ చేయాలి. రెండు సంవత్సరాల నుంచి మమ్మల్ని ఆదుకునే దిక్కులేరు. ఈటల రాజేందర్ ని గెలిపించుకున్నందుకు మల్కాజ్గిరి ప్రజలు అదృష్టవంతులు. రాజేందర్ మా మీద మమకారాన్ని చంపుకోవద్దు మేము మీతో ఉంటామని సమావేశంలో మాట్లాడిన కమలాపూర్ వాసులు.

**ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ :** శనిగరం, దేశరాజుపల్లె, శంబునిపల్లె, గోపాలపూర్, కమలాపూర్, జమ్మికుంట, మడిపల్లి, శ్రీరాములపల్లి వారితో పాటు పాత మిత్రుడు రాజు ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు మాతృభూమి ప్రాముఖ్యత నేను చెప్పాల్సిన అవసరం లేదు. మీతో నా అనుబంధం 25 ఏళ్లు. నేను మొదట్లో వచ్చినప్పుడు యువకుల పెళ్ళిళ్ళకి హాజరయ్యే.. ఇప్పుడు వారి పిల్లల పెళ్లిళ్లకు కూడా హాజరవుతున్నాను. మూడు తరాల వారితో నాకు అనుబంధము ఉంది. 25 ఏళ్లలో ఎంపీ ఎమ్మెల్యే స్థానిక సంస్థల ఎన్నికలు ఏదైనా గెలుపు మాదే ఉండేది. 2021లో తర్వాత నేను ఇక్కడ రాకుండా ఉండేందుకు కేసీఆర్ అనేక చిల్లర ప్రయత్నాలు చేశారు. అప్పుడు గెలిచిన తర్వాత సంవత్సరానికి మీటింగ్ పెట్టి అవహేళన చేశారు.. గెలిపించి రెండేళ్లు అయినా మీరేం చేశారు అని ధర్నాలు చేసే చిల్లర పని నేను చేయను. చెరపకురా చెడేదవు అన్నట్లుగా.. ఈరోజు వారి బ్రతికేందో, ఆ నాయకుల గతి ఏందో ప్రజలందరికీ అర్థమైంది

**నేను ఇష్టం లేక అక్కడికి రావడం లేదు అనుకోకండి..**

**తీరిక లేక రావడం లేదు.**

మల్కాజ్గిరి పార్లమెంటు పరిధిలో 70 లక్షల మంది ఉన్నారు. పెళ్లిళ్ల సీజన్లో అయితే రోజుకి 300 పెళ్లి కార్డులు వస్తున్నాయి. కరీంనగర్ పాత జిల్లా, వరంగల్ పాత జిల్లా కలిపితే ఎంతమంది ఉంటారో ఒక్క మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అంత మంది ప్రజలు ఉన్నారు. వారు నన్ను నాలుగు లక్షల మెజారిటీ ఓట్లు వేసి గెలిపించారు. ఇలాంటి లీడర్ ను పోగొట్టుకోవద్దు.. ఇలాంటివారు లేకపోతే ప్రజలకు దిక్కు ఉండదు, ధర్మం ఉండదు.. సమస్యల పరిష్కారం ఉండదు.. ఈటల అయితేనే ఒక మల్కాజ్గిరికే కాదు తెలంగాణకే కాపలా ఉంటారు అని గెలిపించారు.

**నా బ్రతుకే కొట్లాట అయింది.**

**2002లో కమలాపూర్ కి వచ్చాను.**

**అప్పటినుండి ఇప్పటివరకు కొట్లాడుతూనే ఉన్నాను.**

తెలంగాణ ఉద్యమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ నుండి మనం చేసిన ఉద్యమంతో దేశమే గజ్జుమన్నది. ఫైరింగ్ చేస్తామన్నా కూడా ఒక్కరు కూడా కదలలేదు. తెలంగాణ ఉద్యమంలో దేశానికే గుణపాఠం నేర్పిన గడ్డ హుజరాబాద్ గడ్డ. అవే నా గొప్ప స్మృతులు. ప్రజల కోసం కొట్లాడితే ఎప్పటికీ ప్రజలకు గుండెల్లో పెట్టుకుంటారు. కెసిఆర్ ను 2006, 2008 ఎన్నికల్లో ముందుండి గెలిపించింది హుజురాబాద్ వాసులే. సర్పంచ్లను ఎంపీటీసీలను ఎంపీపీ లను జడ్పిటిసిలను గెలిపించి ఇవ్వండి. అధికారంలో లేకపోయినా కూడా అప్పట్లో అనేక పనులు చేయించాను. అందుకు ఉదాహరణ జమ్మికుంట బ్రిడ్జి. సీఎం రిలీఫ్ ఫండ్, ఇందిరమ్మ ఇల్లు, రోడ్లకు నిధులు.. రాజశేఖర్ రెడ్డి టైంలో కూడా ఎప్పుడు ఆగలేదు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎన్ని సబ్ స్టేషన్లు ఉన్నాయో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత అన్ని సబ్టేషన్లు ఏర్పాటు చేశాను. నేను రాకముందు ఎన్ని సబ్ స్టేషన్లు ఉన్నాయి నేను వచ్చిన తర్వాత ఎన్ని సబ్ స్టేషన్ లు వచ్చాయి అనేది ఒకసారి లెక్క పెట్టండి. ఇవన్నీ నేను మంత్రి కాకముందు చేసినవే. ప్రభుత్వ పనులు ఎవరి జాగీరు కాదు ప్రజల జాగీరు ఎవరు అధికారంలో ఉన్న ప్రజలకు కావలసినవి చేయాల్సిందే. ఇవి మన హక్కు.2021లో గెలిచిన తర్వాత కూడా ఇలాంటి నిధులు రావాల్సి ఉండే కానీ అది మూర?పు ప్రభుత్వం మూర?పు ముఖ్యమంత్రి కాబట్టి ఈటల రాజేందర్ ని గెలిపిస్తారా రా అని ప్రజలకు నిధులు ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఇప్పుడు హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూల కొడుతుంటే కన్నెర్ర చేసి ఆపింది ఎవరో గుర్తు చేసుకోండి. తెలంగాణ ఉద్యమంలో ఎట్లా కొట్లాడేమో హైదరాబాదులో ఉన్న సమస్యల మీద కూడా అలానే కొట్లాడుతున్నాను. హైదరాబాదులో సమస్యల మీద కూడా పోట్లాడుతుంది మీ బిడ్డనే.మీరు స్థానిక ప్రజాప్రతినిధులను గెలిపించి ఇవ్వండి మీకు అన్ని పనులు చేసి పెట్టే బాధ్యత నాది. పైసలు ఖర్చు పెట్టే వారికి, డ్రామా కంపెనీల వారికి, ఎపూటకు ఆ పూట మాట్లాడే వారిని గెలిపిస్తే మళ్లీ ఇబ్బంది పడతారు.గ్రామాలు వల్లకాడు కావద్దు, దిక్కులేని పక్షి లెక్క ఉండవద్దు.. మీ దిక్కును నేను ఉన్నానని మర్చిపోవద్దు. పాత పనులు అన్నీ నేను హైదరాబాదులో ఉన్నా కూడా చేసి పెడుతున్నాను. మా ఇంటికి వస్తే నీ కులం ఏందీ ? ఏ ఊరు ఏంది ?. ఏ పార్టీ అని ఏమీ అడగము.. నీ బాధ ఏంది అని మాత్రమే అడుగుతాను. గ్రామపంచాయతీలు ఎవరు దయాదాక్షణల మీద ఆధారపడాల్సిన అవసరం లేదు కేంద్రం నుంచి రాష్ట్రం నుంచి నిధులు వాటి అంతట అవే వస్తూ ఉంటాయి.ఈ మూడేళ్లు అనాధలలాగా ఉండకూడదు అంటే మన వారిని గెలిపించండి. కాంగ్రెస్ పార్టీ గురించి నేను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు..ఈ నియోజకవర్గంలో ఒక్క సారి తప్ప ఎప్పుడూ కాంగ్రెస్ గెలవలేదు.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినా ఎంపీ ఎన్నికల్లో మెజారిటీ మనకి వచ్చింది. హుజురాబాద్ పాత పేరు ప్రతిష్ట రావాలంటే అది మీ చేతుల్లోనే ఉంది



గ్రామాల వారీగా మండలాలు వారిగా కమిటీలు వేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమాయత్తం కావాలని కోరుతున్నాను. నేను ఉన్నప్పుడు దళిత బంధు డబ్బులు వచ్చాయి తప్ప మళ్ళీ ఇప్పటివరకు ఒక్క రూపాయి రాలేదు. నిజంగా దళితుల మీద ప్రేమ ఉండే ఇస్తే హసన్పర్తి వాళ్లకి హుస్నాబాద్ వాళ్లకు కూడా రావాలి కదా. దళిత బంధు రావడానికి కారణం ఈటల రాజేందర్ ఏ కదా..నన్ను ఓడ గొట్టడానికి ఇందిరమ్మ ఇల్లు.. సిమెంట్ రోడ్లు వేయించారు.వాళ్ల ప్రేమతో వెయ్యలేదు. ఇవన్నీ రావడానికి కారణం నేనే కదా. నాయకులకు డబ్బులు ఇచ్చి కొన్నారు.. వారందరూ జీవితకాలం నా ఫోటో పెట్టుకోవాలి .600 కోట్ల రూపాయలు తీసుకొచ్చి హుజరాబాద్ లో పంచిపెట్టాడు. వచ్చిన ప్రతి రూపాయి కూడా నా వల్లనే వచ్చాయని మర్చిపోవద్దు. ప్రభుత్వం ఎవడి జాగీరు కాదు.దళిత బంధు, ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడికి ఇవ్వాల్సిందే.ప్రభుత్వం ఏదైనా పైసలు ప్రజలవే.డబ్బుకు ఓనర్లు ప్రజలు తప్ప ముఖ్యమంత్రులు మంత్రులు అధికారులు కాదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదే మాట చెప్పాను. గెలిపించేది సేవ చేయడానికి తప్ప దాదాగిరీ చేయడానికి కాదు. అక్టోబర్ మాసంలో 6500 కోట్ల రూపాయలు లిక్కర్ మీద వచ్చిందని పత్రికల్లో వార్తలు వచ్చాయి. డబ్బులు ప్రజలవే కదా. బెల్ట్ షాపులు పెట్టి మరి అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు. గుడి పక్కన బడి పక్కన వైన్ షాపులు పెడుతున్నారు తాగిపిస్తున్నారు బయటికి రాగానే పోలీసులు పట్టుకుని ఫైన్ వేసి డబ్బులు సంపాదిస్తున్నారు. బయటికి వెళ్తే ఏదో ఒక రూపంలో డబ్బులు కట్టించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ బెంగటిల్ల వద్దు అయ్యో బాంచన్ అనే బ్రతుకు వద్దు.గర్వంగా ఉండండి.చైతన్యానికి మారుపేరు హుజురాబాద్. ఒకసారి మోసపోయారు ఇకమీదట చైతన్యవంతంగా ఉండండి హక్కు దారులుగా ఉండండి పాత గ్లోరీని పేరుని సంతరించుకోవాలి అంటే గెలిపించుకోవాలని కోరుతున్నా.

**హైదరాబాదులో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచారానికి నేనే వస్తాను..**

**నీ తరపున ప్రజలను ఓటు అడుగుతాను.**

మనం ఎప్పుడూ ఓటుని కొనుక్కోలేదు,డబ్బుని మద్యాన్ని నమ్ముకోలేదు. ప్రజలను ధర్మాన్ని నమ్ముకున్నాము.ఈటల రాజేందర్ ఉద్యోగం ఇప్పిస్తానని 1,00,000 తీసుకున్న చరిత్ర చూపించగలరా ? డబుల్ బెడ్ రూమ్ కోసం డబ్బులు తీసుకున్నామని చూపించగలరా? రోడ్డు వేసిన కాంట్రాక్టర్ దగ్గర రూపాయి తీసుకున్నాను చెప్పగలరా నేను చేసి చెప్పుకోవద్దు కానీ చెప్పడం లేదు. డబ్బుల రాజ్యం,మద్యం రాజ్యం పోవాలంటే ధర్మానికి ఓటు వేయండి. ప్రజల్లో నాలుక లాగా ఉండే నాయకున్ని గెలిపించుకోండి. గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే రావు.

# క్రమశిక్షణ పేరుతో కార్మికులను బలి చేయొద్దు

అవినీతి అధికారులను శిక్షించాలి

సింగరేణిలో రాజకీయ జోక్యం అరికట్టాలి

ప్రభుత్వం నుండి 48 వేల కోట్లు యాజమాన్య వసూలు చేయాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** క్రమశిక్షణ పేరుతో కార్మికులను శిక్షించు రాదని, క్రమశిక్షణ పై అధికారుల నుండి కింద కార్మికుల వరకు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. గురువారం పీకే 2 మరియు వివిధ డిపార్ట్మెంట్ లలో ఫిట్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అనారోగ్యంతో ఉన్న కార్మికులు 16 లేదా 20 మాస్టర్లు చేయాలని, సంవత్సరం మొత్తం 100 నుండి 150 మాస్టర్లు కలిగి ఉండాలని నిబంధన సరైంది కాదన్నారు. సింగరేణిలో క్రమశిక్షణ కొరకు చర్యలు తీసుకుంటామని యాజమాన్యం చెప్పడం సరైనది కాదన్నారు. క్రమశిక్షణ రహిత్యానికి కారుకులెవరో తెలుసుకోవాలన్నారు. సింగరేణిలో కార్మిక నాయకులు మరియు తదితరులు డ్యూటీలు చేయకుండా మస్టార్లు వేయించుకొని సంస్థకు నష్టాలు తెస్తున్నారని తెలిపారు. సింగరేణిలో అధికారులు అవినీతికి అడ్డే లేదన్నారు. సింగరేణిలో అనేక కుంభకోణాలు జరిగాయన్నారు కుంభకోణాల కారకులైన వారందరినీ సస్పెండ్ చేయాలని తెలిపారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందన్నారు వారిపై చర్యలు తీసుకోవాలన్నారు గైర్హాజరు పేరుతో కార్మికులపై స్వారీ చేయరాదన్నారు సంస్థలు పై అధికారుల నుండి కింది




కార్మికుల వరకు క్రమశిక్షణ చర్య తీసుకోవాలి అన్నారు. 24 గంటలు పని చేయాల్సిన యంత్రాలను ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు సింగరేణి సంస్థకు రాష్ట్ర గవర్నమెంట్ 48 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు వాటిని వసూలు చేయాలని డిమాండ్ చేశారు వాటి ద్వారా సంస్థలో కొత్త యంత్రాలను కొనుగోలు చేయొచ్చని ఉత్పత్తి ఉత్పాదకతను పెంచడంలో వేగవంతం జరుగుతుందన్నారు కారుణ్య నియామకలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మణరావు, వల్లూరు వెంకటరత్నం, వై రామ్మూర్తి, నంద ఈశ్వరరావు, కొడిశాల రాములు, సాయి కృష్ణ,ముత్యాల సుమన్ విల్సన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశంలో సీపీఐ 100 సంవత్సరాలు ముగింపు వేడుకలు

విజయవంతం చెయ్యాలి

దుర్గ్యాల సుధాకర్ సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భారతదేశంలో సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల ముగింపు వేడుకలు డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో పెద్ద ఎత్తున సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని దీనికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గ్యాల సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం నాడు బాపనగుంట గ్రామంలో సిపిఐ నాయకులు ఇల్లు ఇల్లు తిరుగుతూ డిసెంబర్లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ముగింపు వేడుకలను పోరాటానికి పురిటి గడ్డన ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనదని, దీనికోసం అన్ని రాష్ట్రాల నుండి నాయకులు 40 దేశాల నుండి ప్రతినిధులు జాతీయ నాయకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని లక్షలాది మందితో జరిగే ఈ ప్రదర్శన, బహిరంగ సభ ఎరుపుమయమై ఖమ్మం జిల్లా ఎరుపెక్కనుందని దీనికోసం ఇప్పటినుండే అన్ని మండలాల్లో గ్రామాల నుండి విస్తృతంగా ప్రజలను కార్యకర్తలను కలుస్తూ వారి సహకారం కోరుతూ, సభ విజయవంతం కు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ప్రతి ఒక్కరు ఎర్ర షర్ట్స్ ధరించి, మహిళలు ఎర్ర శారీస్ కట్టుకొని యువకులు, విద్యార్థులు కార్మికులు రైతులు మహిళలు ఇలా అన్ని రంగాల ప్రజలు ఈ కార్యక్రమానికి సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. వీరి వెంట సిపిఐ మణుగూరు పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షుడు రాయల భిక్షం శాఖ కార్యదర్శి చల్ల కాంతారావు కోటయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన కమలాపూర్ ఎంజెపి బాయ్స్ కళాశాల విద్యార్థులు




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్జిఎఫ్ 69 అండర్ 19 క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయిలో విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి కవితా రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి పి మన్విత్ కుమార్ హై జంప్ పోటీలలో రాష్ట్రస్థాయి మొదటగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఎం మన్విత్ ట్రిబుల్ జంప్ పోటీలలో రాష్ట్రస్థాయి మూడవ స్థాయిలో నిలిచి బ్రాంచ్ మెడలను సాధించాడు. ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించడంతో జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి కవితా రెడ్డి, ఏటీపీ రాంబాబు, డిడబ్ల్యూ కిరణ్, పిడి పాక వెంకటేష్ విద్యార్థులను అభినందించారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి.పుల్లయ్య





**సామాన్యుడు అస్త్రంవైరా :** ఏనుకూరు మండలంలో ఎరువులు, విత్తన, పురుగుల మందు దుకాణాల్లో వివిధ తనిఖీలు నిర్వహించారు. స్టాక్ బోర్డు, బిల్ బుక్,పి ఓ ఎస్ మెషిన్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియజేశారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి పంట వేసే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా ఏజెంట్ వద్ద నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలని నవంబర్ చివరివారం కల్లా విత్తనం విత్తుకోవాలని చెప్పడం జరిగింది . ప్రత్తి రైతులు తమ పంటను సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే అమ్ముకోవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని కపాస్ కిసాన్ ఆప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆరోజు మాత్రమే పత్తి అమ్ముకోవడానికి సిసిఐ కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళగలరు అని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు , వ్యవసాయ విస్తరణ అధికారి లహరి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో విస్తృతంగా ఉప ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సామాన్యుడు అస్త్రం వైరా :** హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల కాంగ్రెస్పార్టీ గెలుపే ధ్యేయంగా అభివృద్ధి,సంక్షేమాలే కాంగ్రెస్ ఎజెండా,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా హీరో సుమన్ గారు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కోనేరు చిన్ని,జూబ్లీహిల్స్ మధురానగర్ లో ప్రచారం చేసినారు వారి వెంట జూలూరుపాడు మండలం నాయుకులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల తరలింపును ఉపసంహరించుకోవాలి

**గిరిజన విద్యార్థులకు అన్యాయం చేస్తే ఊరుకోం**

**మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరులోని జి.ఎం.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం కృష్ణసాగర్ అడవి ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనకకు తీసుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, రాష్ట్ర సాంకేతిక విద్యా కమిషనర్ కి, ముఖ్య మంత్రి కార్యాలయానికి, విద్యాశాఖ మంత్రి, గవర్నర్ కు వినతి పత్రాలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దుర్గ విలేకరులతో మాట్లాడారు. కళాశాలలో తరలిస్తే విద్యార్థులకు దూరాభారం అవుతుందని, గ్రామీణ విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడం కోసం ఏర్పాటుచేసిన కళాశాలతో విద్యార్థులకు సింగరేణి, బిటిపిఎస్, వంటి సంస్థల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇండస్ట్రియల్ ఎక్స్పోజర్ లాంటి అవకాశాలు సమృద్ధిగా లభిస్తున్నాయన్నారు. కానీ కాలేజీని అడవి ప్రాంతానికి తరలించడం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతుందన్నారు. సరైన రవాణా, ఇంటర్నెట్, మొబైల్ సిగ్నల్, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం విద్యార్థినిలకు రాత్రి వేళలో భద్రతా సమస్యలు తలెత్తుతయన్నారు. మరో వైపు పరిశ్రమల దూరం వలన ప్రాక్టికల్ శిక్షణకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటరన్నారు. బీటిపిఎస్ పరిశ్రమ నుండి రూ.1.30 కోట్ల సిఎస్ఆర్ అభివృద్ధి నిధులతో ప్రారంభమైన కళాశాలను మరో మండలానికి తరలించి స్థానిక విద్యార్థులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ చర్య న్యాయబద్ధం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యాశాఖ కళాశాల తరలింపు నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణుగూరులోనే కళాశాలను యధావిధిగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ లైఫ్ సర్టిఫికేట్ స్వీకరణ




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొంది సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా 2026 సంవత్సరానికి గాను సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను ఆన్లైన్ లో తమ మొబైల్ ఫోన్ లోని మరియు ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన వైద్య సేవలు పొందవలసినదిగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు.లైఫ్ సర్టిఫికేట్ ను ఆన్లైన్ లో తమ మొబైల్ ఫోన్ లోని మరియు అండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా సమర్పించే వారు జీవన్ ప్రమాన్ అవ=0311202200 తదుపరి సమాచారం తెలుసుకొని ఆన్లైన్ లో భార్యభర్తలు ఇద్దరు ఇంటివద్దనే సౌకర్యవంతముగా సమర్పించవచ్చును. అలాగే సంబందిత పూర్తి వివరాల కొరకు ఆయా గనులు/ డిపార్ట్మెంట్లు, సంక్షేమ అధికారి కార్యలయం మరియు జిఎం కార్యలయంలోని పర్సనల్ విభాగంలోని ఏటిబి సెల్ నందు సంప్రదించవలసినదిగా డిజిఎం(పర్సనల్)/అధికార ప్రతినిధి ఎస్. రమేశ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

**13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**

**రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం**

**మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి**

**ఏ ఒక్క పని పెండింగ్ లో ఉండకూడదు**

**పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు**

**అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం.తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి.శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు ప్రత్యక్షంగానూ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఇన్స్పెక్టర్ సంధ్య




**సామాన్యుడు అస్త్రం వైరా :** రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై అవగాహన కార్యక్రమం...సైబర్ నేరం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియ జేయవద్దన్నారు. ఫోన్లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్వర్డ్లను తరచుగా మార్చాలన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**- గండిగూడెం సమీపంలో విషాద ఘటన**



**అస్త్రం, బొల్లారం** :గండిగూడెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఈ సంఘటనపై బొల్లారం పోలీస్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ం గురువారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో అంబేద్కర్ కాలనీకి చెందిన సర్దార్ తులసి సింగ్ (38) కాలకృత్యాలు తీర్చుకోవడానికి నడుచుకుంటూ వెళ్తుండగా, గండిగూడెం వైపు నుండి అతివేగంగా వస్తున్న రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ (రైడర్ : ఎర్వసాయి మౌనిందర్ రెడ్డి, తండ్రి అమరేందర్ రెడ్డి, నివాసం బచ్చుగూడ) అతనిని బలంగా ఢీకొట్టింది.దీంతో తులసి సింగ్ గాయాలపాలై తీవ్రంగా రక్తస్రావం అయ్యాడు. స్థానికులు అతడిని తక్షణమే మమతా హాస్పిటల్, బాచుపల్లికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన అక్కడే మరణించాడు. మృతుని భార్య సర్దార్ దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కెసిఆర్ ఆదేశిస్తే శేరిలింగంపల్లి బరిలో రవీందర్ యాదవ్

**- శేరిలింగంపల్లి నియోజకవర్గంపై పట్టు**

**- పార్టీలకు అతీతంగా అందరి మద్దతు**

**- కేటీఆర్ డైరెక్షన్ లో విస్తృత కార్యక్రమాలు**

**- పేదల కోసం అహర్నిషలు కృషి**

**- అన్ని డివిజన్ లో బలమైన మద్దతు దారులు**

**- విద్యార్థి దశ నుంచే గులాబీ జెండా**

**- వచ్చే ఎన్నికల్లో పోటీ దిశగా రవీందర్ యాదవ్**

**అస్త్రం, శేరిలింగంపల్లి :** నియోజకవర్గం లోని యువ నాయకులు, భారాస పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ పోటీకి సై అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారాస నుంచి బరిలో దిగేందుకు సిద్ధం అవుతున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. పార్టీ పిలుపు ఇవ్వడంతో రంగంలోకి దిగి విజయవంతం చేసేలా తన వ్యూహ రచనతో అందరిని ఆకట్టుకుంటున్నారు. పార్టీ ఏ కార్యక్రమం అయినా శేరిలింగంపల్లిలో రవీందర్ యాదవ్ అన్నీ తానై ముందు ఉంటున్నారు. యువతను ఆకర్షించేలా వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఒక వేళ ఉప ఎన్నిక వచ్చినా బరిలోకి దిగేలా ముందు చూపుతో భవిష్యత్ కు దారులు వేసుకుంటున్నారు.

**అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు**

బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం మొదటి నుంచి శ్రమిస్తూ వస్తున్న రవీందర్ యాదవ్.. పార్టీ మాట, కేసీఆర్ పిలుపే తనకు శిరోధార్యం అంటారు. ఇటు కేటీఆర్, అటు హరీష్ రావుతో అత్యంత ఆప్తుడిగా ఉంటూ వస్తున్నారు. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. భారాసలోనూ అందరు మెచ్చిన నేతగా రాణిస్తూ తనదైన స్టైల్ లో దూసుకుపోతున్నారు. శేరిలింగంపల్లిలో యువనాయకుడు అన్ని తానై నడిపించేందుకు సిద్ధం అయ్యారు.

**నియోజకవర్గంలో బలమైన మద్దతు దారులు**

శేరిలింగంపల్లిలో రవీందర్ యాదవ్ విస్తృత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదల కోసం పరితపించే నేతగా నిలుస్తున్నారు. తన సొంత సేవా సంస్థ తెలంగాణ సోషియో కల్చరల్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, పేదలు, బతుకు



దెరువు కోసం వచ్చిన వారికి అన్నా అంటే నేను ఉన్నాను అని భరోసాను కల్పిస్తున్నారు. శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లల్లో కూడా రవీందర్ యాదవ్ మద్దతు దారులు బలంగా ఉండటం ఆయనకు కలిసి రానుంది. యువత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రవీందర్ యాదవ్ వెంట నడుస్తుండటంతో అందరి చూపు ఇప్పుడు యువనేత వైపు మళ్లింది. ఈ సారి పార్టీ అవకాశం ఇవ్వాలని క్యాడర్ బలంగా కోరుతుంది.




# పిల్లల కోసం ఆ మాత్రం చేయలేరా? ఆసక్తిగా సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న తాజా చిత్రం సంతాన ప్రాప్తిరస్తు ఈ మూవీకి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో సంతానం కోసం యువత పడే పాట్లను ఇందులో చూపించనున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే లవ్, పెళ్లి, పిల్లలు అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. చెప్పినమాట విననివాడే కొడుకు.. చెప్పినమాట విన్నట్లు నటించేవాళ్లే కూతురు.. అంతే పెద్దా తేడా లేదు... అనే డైలాగ్స్ నవ్వులు తెప్పిస్తున్నాయి. ప్రేమ పెళ్లి తర్వాత పిల్లల కోసం మన హీరో ఎన్ని కష్టాలు పడ్డారనేదే సంతాన ప్రాప్తిరస్తు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ చూసేయండి. ఈ చిత్రాన్ని పిల్లల దినోత్సవం కానుకగా నవంబర్ 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాకు సునీల్ కశ్యప్ సంగీతమందించారు.

# అల్లు అర్జున్ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే .. ఇక బన్నీ కెరీర్ నెక్స్ట్ లెవెల్‌కి



స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్‌గా మారి నేషనల్ అవార్డ్ విన్నర్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత హైప్ ఉన్న నటులలో ఒకరుగా నిలిచాడు. ప్రతి సినిమాలో తన స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు.. పుష్ప: ది రైజ్ తర్వాత దేశవ్యాప్తంగా బన్నీ పేరు మార్మోగిపోతోంది. ఇప్పుడు ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే నిజంగా ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో నటించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ మాస్ కమర్షియల్ టచ్, బన్నీ ఎనర్జీ కలిస్తే అది దేశవ్యాప్తంగా హవా చేసే సినిమా అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కేజీఎఫ్, సలార్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన దర్శకుడు ప్రశాంత్ నీల్తో అల్లు అర్జున్ జట్టు కట్టబోతున్నాడని సమాచారం. రవణం అనే టైటిల్‌తో దిల్ రాజు మధ్యవర్తిత్వంలో ఈ ప్రాజెక్ట్ డిస్కషన్స్ స్టేజ్‌లో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్. ఈ కాంబినేషన్ వస్తే అది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మహేష్ బాబు ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి అల్లు అర్జున్‌తో సినిమా చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'పుష్ప' రేంజ్‌లో యాక్షన్, రాజమౌళి మేకింగ్ కలిస్తే అది ఇండియన్ సినిమాకు కొత్త ప్రమాణాలు సెట్ చేసే మూవీ అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. బాలీవుడ్ మాస్టర్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పుష్ప తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నారని, భన్సాలీ స్టైల్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అవార్డ్ రేంజ్ మూవీ అవుతుందని టాక్. ఇక మాస్ ఆడియన్స్‌ను ఉద్దేశించి బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది. బోయపాటి ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని, బన్నీ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. అలాగే కొరటాల శివ కూడా బన్నీ కోసం కొత్త స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటనలు వెలువడకపోయినా, అల్లు అర్జున్ ఈ లైనప్‌ను ఫైనల్ చేస్తే ఆయన స్థాయి పాన్ ఇండియా మాత్రమే కాదు , గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

# అక్షర్, సుందర్ ధాటికి కుప్పకూలిన ఆస్ట్రేలియా.. పొట్టి సిరీస్ ఆధిక్యంలో టీమిండియా!




ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ కోల్పోయిన భారత జట్టు పొట్టి సిరీస్‌లో ముందంజ వేసింది. కీలకమైన నాలుగో టీ20లో సమిష్టి ప్రదర్శనతో ఆతిథ్య జట్టును చిత్తుగా ఓడించింది. శుభ్‌మన్ గిల్ (46) సాధికారిక ఇన్నింగ్స్‌కు అక్షర్ పటేల్(21 నాటౌట్ 2-20) ఆల్‌రౌండ్ షో తోడవ్వగా ఆసీస్‌ను 48 పరుగుల తేడాతో మట్టికరిపించింది. లక్ష్య ఛేదనలో ఆరంభం నుంచి తడబడిన కంగారూ టీమ్.. సుందర్ (3-3) విజృంభణతో 119కే ఆలౌటయ్యింది. భారీ విజయాన్ని అందుకున్న టీమిండియా ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. పేస్, బౌన్సీ పిచ్‌లతో ప్రత్యర్థులను బోల్తా కొట్టించే ఆస్ట్రేలియాను స్పిన్ అస్త్రంతో దెబ్బకొట్టింది భారత జట్టు. సిరీస్‌లో కీలకమైన నాలుగో టీ20లో భారీ స్కోర్‌తో కంగారూలకు పరీక్ష పెట్టిన టీమిండియా.. ఆ తర్వాత బంతితో చెలరేగింది. టాపార్డర్ శుభారంభం ఇచ్చినా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు అక్షర్ పటేల్(2-20), వాషింగ్టన్ సుందర్(3-3)లు తిప్పేయగా ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా డగౌట్ చేరారు. పవర్ హిట్టర్ స్టోయినిస్(17)ను సుందర్ ఎల్బీగా వెనక్కి పంపగా ఆసీస్ ఓటమి ఖాయమైంది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల భారీ ఛేదనలో ఆస్ట్రేలియాకు ఆదిలోనే అక్షర్ పటేల్ షాకిచ్చాడు. దంచికొడుతున్న డేంజరస్ ఓపెనర్ మాథ్యూ షార్ట్(25)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. దాంతో.. పరుగులు వద్ద ఆతిథ్య జట్టు తొలి వికెట్ కోల్పోయింది. మొదట అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో రివ్యూ తీసకొని టీమిండియా అతడి వికెట్ సాధించింది. ఆతర్వాత వచ్చిన జోష్ ఇంగ్లిస్(10) బుమ్రా ఓవర్లో రెండు బౌండరీలు బాదాడు. దాంతో.. పవర్ ప్లేలో వికెట్ నష్టానికి ఆసీస్ 48 పరుగులు చేసింది. ఆ తర్వాతి ఓవర్లోనే ఇంగ్లిస్ అక్షర్ పటేల్ ఓవర్లో బౌల్డ్ కాగా.. దూకుడుగా ఆడుతున్న కంగారూ కెప్టెన్ మిచెల్ మార్ష్(30)ను దూబే ఔట్ చేసి పెద్ద బ్రేకిచ్చాడు. అతడి ఓవర్లో పెద్ద షాట్ ఆడిన మార్ష్ బౌండరీ వద్ద అర్ష్‌దీప్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. 70కే మూడు వికెట్లు పడిన వేళ టిమ్ డేవిడ్(14), ఫిలిప్పే(10)లు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, వీరిద్దరూ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. డేంజర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్(2)ను వరుణ్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పాడు. సుందర్ ఒకే ఓవర్లో స్టోయినిస్(17)ను ఎల్బీగా.. బార్ట్‌లెట్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. బుమ్రా ఒక వికెట్ తీయగా.. సుందర్ ఓవర్లో జంపా గిల్ చేతికి చిక్కగా కంగరూ టీమ్ 119కే ఆలౌటయ్యింది. 48 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ సిరీస్‌లో 2-1తో ముందంజ వేసింది.

**గిల్, అక్షర్ పోరాడగా..**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు శుభారంభం లభించినా సద్వినియోగం చేసుకోలేదు. మిడిలార్డర్ చేతులెత్తేగా టీమిండియా నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి167 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(28) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(46) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఫామ్ లేమితో తంటాలు పడుతున్న గిల్.. ఎట్టకేలకు క్రీజులో నిలిచి జట్టును ఆదుకున్నాడు. మిడిలార్డర్‌లో శివం దూబే(22), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(20)లు ఫర్వాలేదనిపించారు. ఆఖర్లో అక్షర్ పటేల్(21 నాటౌట్) ధనాధన్ ఆడడంతో టీమిండియా పోరాడగలిగే స్కోర్ చేయగలిగింది.

## చాప్‌మన్ ఊచకోత.. న్యూజిలాండ్ భారీ స్కోర్

ఆక్లాండ్ వేదికగా వెస్టిండీస్‌తో ఇవాళ (నవంబర్ 6) జరుగుతున్న రెండో టీ20లో న్యూజిలాండ్ ఆటగాడు మార్క్ చాప్‌మన్ చెలరేగిపోయాడు. కేవలం 28 బంతుల్లోనే 6 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. చాప్‌మన్ ధాటికి విండీస్ బౌలర్లు విలవిలలాపోయారు. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు 5 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో చాప్‌మన్‌తో పాటు టిమ్ రాబిన్సన్ (39 బంతుల్లో 25బీ 5 ఫోర్లు, సిక్స్) రాణించాడు. ఆఖర్లో డారిల్ మిచెల్ (14 బంతుల్లో 28 నాటౌట్‌బీ 2 ఫోర్లు, సిక్స్), మిచెల్ సాంట్నర్ (8 బంతుల్లో 18 నాటౌట్‌బీ 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. మిగతా ఆటగాళ్లలో డెవాన్ కాన్వే 16, రచిన్ రవీంద్ర 11, బ్రేస్‌వెల్ 5 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ 2, మాథ్యూ ఫోర్డ్, జేసన్ హోల్డర్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ తీశారు. జేడన్ సీల్స్ (4-0-61-0), అకీల్ హొసేన్‌కు (1-0-23-0) చాప్‌మన్ చుక్కలు చూపించాడు. ఫోర్డ్ (4-0-17-1), ఛేజ్ (4-0-33-2), హోల్డర్ (4-0-34-1) పొదుపుగా బౌలింగ్ చేశారు. కాగా, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నిన్ననే జరిగిన తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్ 7 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ పోరాటం వృధా అయ్యింది. 165 పరుగుల ఛేదనలో సాంట్నర్ చెలరేగి ఆడినా (28 బంతుల్లో 55 నాటౌట్‌బీ 8 ఫోర్లు, 2 సిక్సర్లు) న్యూజిలాండ్ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. అంతకుముందు విండీస్ ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ (53) అర్ధ సెంచరీతో రాణించాడు.

# స్పోర్ట్స్

## ఆర్సీబీకి స్వదేశీ కోచ్.. హ్యాపీగా ఉందన్న మంధాన!




మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ రిటెన్షన్ గడువు సమీపిస్తున్న వేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన నిర్ణయం తీసుకుంది. గత మూడు సీజన్లుగాకోచింగ్ ఇస్తున్న కాదని కొత్తగా ప్రధాన కోచ్‌ను నియమించుకుంది. తమిళనాడుకు చెందిన మలోలానన్ రంగరాజన్‌ను పగ్గాలు అప్పగించింది. ల్యూక్ విలియమ్స్ స్థానంలో అతడు బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ విషయాన్ని గురువారం ఫ్రాంచైజీ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఉన్నట్టుండి కొత్త కోచ్ నియామకంపై సందేహాలకు తావిచ్చింది. అయితే.. ఆస్ట్రేలియాకు చెందిన విలియమ్స్ మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో అడిలైడ్ స్ట్రయికర్స్‌కు కోచింగ్ ఇస్తున్న అతడు డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌కు అందుబాటులో ఉండే అవకాశాలు లేవు. అందుకే రంగరాజన్‌ను ఎంపిక చేశామని ఆర్సీబీ యాజమాన్యం స్పష్టతనిచ్చింది. తమిళనాడు మాజీ క్రికెటర్ అయిన రంగరాజన్‌కు ఫ్రాంచైజీ క్రికెట్‌పై మంచి పట్టుంది. గత ఆరేళ్లలో ఆయన పలు జట్లకు కోచింగ్ ఇచ్చాడు. రెండేళ్లుగా మహిళల జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరించాడు. ఆయన అనుభవం ఆర్సీబీకి ఉపయుక్తం కానుందని భావించిన యాజమాన్యం కొత్త కోచ్‌గా తీసుకుంది. రంగరాజన్‌ను కోచ్‌గా నియమించడం పట్ల బెంగళూరు కెప్టెన్ స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. 'రంగరాజన్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయనతో క్రికెట్ గురించి చర్చించడాన్ని ఎంతో ఆస్వాదించేదాన్ని. గత మూడేళ్లుగా ఆయన మహిళా క్రికెటర్లపై ఆయన సానుకూల దృక్పథంతో ఉంటూ వస్తున్నాడు. అందుకే.. రంగరాజన్‌తో కలిసి పనిచేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. ఆయన మార్గనిర్దేశనంలో ఆర్సీబీ గొప్పగా ఆడుతుందని నమ్ముతున్నా' అని మంధాన వెల్లడించింది. రెండో సీజన్‌లో ఆర్సీబీని విజేతగా నిలిపిన మంధాన టీ20ల్లో ఫ్రాంచైజీ కలను సాకారం చేసింది. అయితే.. మూడో సీజన్‌లో మాత్రం నిరాశపరిచిన బెంగళూరు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.